

Fortnightly)
25-6-1990

# మిసిమి

MISIMI

(A Telugu Fortnightly)

సంపుటి 1 | 25-6-1990 | సంచిక 9

విషయసూచిక

మేధావుల ప్రవర్తన ఎలాగైనా ఉండొచ్చా?

— డా. యన్. ఇన్నయ్య

నాట్యపు దుస్తులు కప్పుకున్న గొర్రెలు

— జి. కృష్ణ

ఒక రూపాయి

# మేధావుల ప్రవర్తన ఎలాగైనా ఉండొచ్చా?

## బెర్‌టోల్ట్ బ్రెట్ (1898-1956)

— డా. ఎన్. ఇన్నయ్య

బ్రెట్ గొప్పతనం తెలుసుకున్న తర్వాత అంతటితో ఆపేస్తే సరిపోదా? లోపల్ని వెతికి పట్టుకోవడం వల్ల ఒరిగేదేమిటి? మంచి స్వీకరిస్తే హర్షిస్తారు గదా! ఆ మాటకొస్తే ఏ మేధావిని గురించి అయినా ఇంతే? ఇదొక వాదన వుంది. మేధావులు ఏ రంగంలోవున్నా సరే వారు ఇతరులకు తమ భావాలను అందిస్తారు. ప్రపంచానికి సలహాలు చెబుతారు. అలాంటివారి జీవితం అనేక తరాల్ని ప్రభావితం చేస్తుంది. కనుక మేధావి వ్యక్తిత్వం పూర్తిగా గ్రహించడానికి, అతడి ఆలోచనతోబాటు, జీవితాన్ని తెలుసుకోవడం అవసరం. లేకుంటే సమగ్రత రాదు. అయితే చెప్పేదానికీ చేసేదానికీ వైవిధ్యం వుంటే, ఏం చేయాలి అనేది సమస్య. అలా ఉండబట్టే సామాన్యులకు మేధావులపట్ల ఆదరణ సన్నగిల్లుతున్నది. "అలాగే చెబుతుంటారులే" అనడం పరిపాటి అయింది. ఈ దృష్ట్యా వ్యక్తిని గురించి, బొమ్మ బొరుసు సమగ్రంగా చెబితే ఎలా అంచనా వేసుకోవాలో, ఏ మేరకు స్వీకరించాలో పాఠకులే నిర్ణయించుకుంటారు.

ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టు కవులు, నాటక కర్తలు స్టేజిపై దృష్టి పెట్టిన వారిపై బెర్‌టోల్ట్ బ్రెట్ (Bertolt Brecht) ప్రభావం వుంది. మన ప్రాంతంలో శ్రీశ్రీ అలా ప్రభావితుడైన కవికాగా, దేశంలో ఇంకెందరో కమ్యూనిస్టు కళాకారులు పరోక్షంగానో, ప్రత్యక్షంగానో బ్రెట్‌కు కృతజ్ఞతలు చెప్పుకోవాలి.

బ్రెట్‌ను గురించి కమ్యూనిస్టులతో సహా చాలా మందికి వివరాలు తెలియవు. ఇవి కావాలనే కప్పిపెట్టి ఉంచారు. కమ్యూనిస్టు పార్టీ ఎత్తుగడలు, వ్యూహంలో ఒక భాగంగా కళలు, డ్రామా కవిత్వం వాడుకున్నారు వాటిలో పనిచేసేవారు. ఫ్రంట్ ఆర్గనైజేషన్‌గా ఉన్నారు. బ్రెట్ కూడా అలాంటి పాత్ర నిర్వహించాడు. కనుక బ్రెట్‌ను గురించి లభిస్తున్న అత్యంత అధునాతన సమాచారం ఆధారంగా ఆయన్ను గురించి తెలుసుకుందాం.

బ్రెట్ 1898 ఫిబ్రవరిలో మ్యూనిక్‌కు సమీపంలోని ఆగ్స్‌బర్గ్‌లో పుట్టాడు. పాఠశాల స్థాయిలోనే తిరుగుబాటుదారుగా పరిణమించి బైబిల్‌ను తగులబెట్టాడు. గిటార్ నేర్చి వాయించేవాడు. గుండె బలహీనం కారణంగా బ్రెట్‌ను నిర్బంధంగా సైన్యంలో చేర్చుకోకుండా, ఆక్సిలరీ సర్వీసులో పనిచేయనిచ్చారు. ఇది మొదటి ప్రపంచ యుద్ధం చివరి రోజుల నాటిమాట.

యువకుడుగా బ్రెట్ కవితలు అల్లడం, విమర్శలు చేయడంతో ప్రారంభించాడు. స్వయంగా తన కవితలు పాడేవాడు. అప్పుడే జర్మనీలో వామపక్ష కమ్యూనిస్టు ప్రభావం ప్రబలుతుండగా బ్రెట్ వాటిని వాసన బట్టి, తానూ వామపక్షం వైపు మొగ్గాడు. ఆయన రాసిన స్పార్టకస్ (డ్రమ్స్ ఇన్ ది నైట్ 1922) విజయ పరంపరల్ని అందుకున్నది. స్టేజిపై తన రచనలు ప్రదర్శించే అనేక వినూత్న విధానాలను బ్రెట్ సాధించి, అందులో ఆరితేరాడు. కట్టు, వేషధారణ మొదలైన వాటిలో కొత్తదనం చూపగా, కమ్యూనిస్టు

యువకులు అనుకరిస్తుండేవారు. ఊదా రంగు కాగితాలపై రచనలు చేస్తుండేవారు. అవి కూడా యువకులు అనుసరించారు. మొత్తం మీద దృశ్య, శ్రవణ పద్ధతులలో ప్రయోగాలుచేసి, విపరీతంగా ఆకర్షించి, బ్రెట్, యూరోప్, అమెరికాలను ఆకట్టుకున్నాడు.

1926 ప్రాంతాలలో మార్క్స్ రచనలు చదవటం మొదలెట్టిన బ్రెట్ 1928 నాటికి "దిత్రీ పెన్నీ ఓపెరా"ను స్టేజిపై వేసి ఘన కీర్తిని అందుకున్నాడు.

1930 నాటికి కమ్యూనిస్టు పార్టీలో చేరిన బ్రెట్‌ను, కమ్యూనిస్టులు ఆకాశానికెత్తారు. తొలుత గోర్కీ 'అమ్మ' ఆధారంగా జర్మనీలో బ్రెట్ వ్రాసిన డ్రామా అనేకచోట్ల ఆడారు. అప్పటి నుండీ కమ్యూనిస్టు సిద్ధాంత ప్రచారానికి ఉపయోగపడే నాటకాలు బ్రెట్ రాసి ప్రదర్శింప చేశాడు.

కవిత్వం అంటే ఇంట్లో కూర్చొని విలాస వంతంగా అనుభవిస్తూ రాసేది కాదని, కవిత్వం సమిష్టి విధానంగా మారిందని బ్రెట్ చూపదలిచాడు. అందుకని కార్మికుల మధ్య కూర్చొని కవితలు అల్లుతున్నట్లు ఫోటోలు తీయించి ప్రచారంలోకి తెచ్చాడు. ది ఎస్‌మన్ అనే ఓపెరాను కార్ల్‌మార్క్స్ స్కూలుకు తీసుకెళ్ళి విద్యార్థులను విమర్శించమని, ఆ విమర్శల దృష్ట్యా మళ్ళీ మార్పులు చేశాడు. తద్వారా ఆత్మ విమర్శ అవసరం అనీ, ఇతరుల సూచనలు స్వీకరించాలనీ చూపాడు.

బ్రెట్ వినూత్న డ్రామాలు, విధానాలు చైనాలో శ్రీమతి మావో ప్రయోగించింది. యూరోప్‌లోనూ వాడారు. వియత్నాం యుద్ధ వ్యతిరేకతకూ వినియోగించారు.

అనేక పర్యాయాలు బ్రెట్ మ
వెళ్ళాడు. దాస్ హోర్ట్ (Das W
అనే పత్రికకు సహ సంపాదకు
వున్నాడు.

బ్రెట్ 1933 నుండి రాజకీయ
నలు చేశాడు. కాని 1937 నుండి
రచనలలో గుణాత్మక మార్పు
చింది. ది లైఫ్ ఆఫ్ గెలీలియో,
ట్రయల్ ఆఫ్ లూకలుస్, ది
వుమన్ ఆఫ్ సెట్జువన్, మదర్
అనేవి విశేషంగా జనాకర్షణ పొందా

హిట్లర్‌ను చికాగో ముఠా రౌ
చిత్రిస్తూ "ది రెసిస్ట్ బల్ రైజ్
ఆరోటు రోతు" రాశాడు. రె
ప్రపంచ యుద్ధంలో యూరోప్ దే
తిరుగుతూ, 1941లో అమెరికా
అనుకొని అక్కడకు చేరాడు.

అమెరికాలో డబ్ల్యు.హెచ్. ఆడె
కలిసి "ది కాకేసియన్ బాక్ సర్కి
ఇంగ్లీషు విభాగాన్ని సిద్ధం చేశారు.
డచెస్ ఆఫ్ మాల్ఫి"ని ఇంగ్లీషులో అ
రించారు. అమెరికాలో బ్రెట్‌కు
అంతగా రాలేదు.

1947 అక్టోబరు 30న బ్రెట్‌ను అ
కాలో విద్రోహ చర్యల విచారణ సం
పరిశీలించింది. తనకు కమ్యూనిస్టు
సభ్యత్వం లేదన్నాడు. లెనిన్, మార్
సిద్ధాంతాలు తాను చదివాననీ అ
వాటి ఆధారంగా తన నాటకాలున్నా
నడం సరికాదన్నాడు. కమ్యూనిస్టు
పాటల పుస్తకంలో తన రచనలు తప్పు
అనువదించి వేశారన్నాడు. తన సా
కార్యకలాపాలన్నీ స్వతంత్రమైన
స్పష్టం చేశాడు. ఈ విధంగా విచా
సంఘాన్ని మోసం చేసినందుకు
పక్షం వారు ఆయన్ను అభినందించారు.

స్విట్జర్లాండ్ లో స్థిరపడిన బ్రెచ్ట్ తూర్పు జర్మనీ కమ్యూనిస్టు రాజ్యంలో గొప్ప నాటకవేత్తగా, కవిగా రాణించాడు. "మదర్ కరేజ్'' అక్కడ జనాకర్షణ పొందిన తరువాత, బ్రెచ్ట్ తూర్పుజర్మనీ స్టేజిని ఆకట్టుకున్నాడు. అయితే తన డ్రామాలపై హక్కులు పశ్చిమ జర్మనీకి యిచ్చి, అలా సంపాదించిన డబ్బును స్విస్ బ్యాంకులో దాచుకున్నాడు.

పెద్ద డ్రామా కంపెనీ తయారుచేసిన బ్రెచ్ట్ 1949 నుండి బాగా ఆర్జించాడు. ఆయన అవసరాలన్నీ తూర్పు జర్మనీ తీర్చేది. మిస్టర్ పుంటిలా (Mr. Puntila) 1947 నవంబరు 12న తొలి ప్రదర్శన యిచ్చి బాగా విజయవంతం చేసిన బ్రెచ్ట్ నాటకాలను పరంపరగా ఆడాడు. 250 మంది ఆయన డ్రామా కంపెనీలో పనిచేస్తుండేవారు. ఈ కంపెనీతోనే ఫ్రాన్స్‌లో **మదర్ కరేజ్, ది కాకేసియన్ చాక్ సర్కిల్** ప్రదర్శించాడు.

బ్రెచ్ట్‌కు అప్పటి నుండి ప్రపంచ వ్యాప్తంగా పేరు లభించింది. అమెరికాలో బ్రెచ్ట్ అభిమానులు బయలుదేరి ఆయన్ను గురించి సిద్ధాంతాలు రాశారు. యూరోప్‌లో ప్రభుత్వ సహాయం, స్టేజికి లభించడం వలన బ్రెచ్ట్‌కు అది కూడా బాగా తోడ్పడింది. ప్రచార, ప్రసార సాధనాలను వాడుకోవడంలో బ్రెచ్ట్ ఆరితేరాడు.

బ్రెచ్ట్ జీవితమంతా అనేకమంది యువతులను విలాసంగా వాడుకున్నాడు. పెళ్ళి చేసుకుంటానని భ్రమింపజేసి, పిల్లల్ని కని, తనకేమీ పట్టనట్లు వదిలేశాడు. లైంగిక వ్యవహారాలు 17వ ఏటనే ఆరంభించిన బ్రెచ్ట్ ఎందరో యువతుల జీవితాలతో సునాయాసంగా ఆడుకున్నాడు.

1919లోనే పౌలాబన్ హోల్జర్ (Paula Banholzer) మహిళతో ఒక కొడుకును కన్నాడు. ఆమెను ముద్దుగా ''బీ'' అని పిలిచేవాడు. 1943లో రష్యా సరిహద్దులలో కొడుకు ఫ్రాంక్ 23 ఏళ్ళకు చనిపోయాడు. 1921లో జోఫ్ అనే ఆమెకు బ్రెచ్ట్ వలన గర్భంరాగా, గర్భస్రావం బలవంతంగా చేయించాడు. ఆమెను ''మార్'' అని ఆకర్షణీయంగా పలకరించేవాడు. అంతేగాక మార్‌ను పెళ్ళిచేసుకున్నాడు గూడా. ఆమెతో 1923లో ఒక కూతురును కన్నాడు. 1924లో హెలెన్ వైగల్‌తో స్టీఫెన్ అనే పుత్రుణ్ణి.కన్నాడు. 1927లో మార్‌కు విడాకులిచ్చాడు. ఈలోగా ఇతర స్త్రీలతో ఆడుకోవడం నిత్యకృత్యంగా సాగించాడు. ఇందులో నెహెర్ (Neher) హాప్ట్‌మన్ (Hauptmann) పేర్కొన దగినవారు. ఒకదశలో హాప్ట్‌మన్ ఆత్మహత్య చేసుకోబోయింది. తన నాటకాలలో వివిధ పాత్రలు యిచ్చి, కొన్ని బాధ్యతలు అప్పగించి వారికి తియ్యని కల్లబొల్లి కబుర్లు చెప్పి, తన కంఠ స్వరంతో ఆకర్షించేవాడు. రిహార్సల్స్‌లో మార్గరెట్ స్టీఫెన్ అనే ఆమెను వంచించాడు. ఆమె బహు భాషలు తెలిసిన ప్రతిభాశాలి. ఆ శక్తి యుక్తుల్ని బ్రెచ్ట్ బాగా వాడుకున్నాడు. 1930లోనే ఆమెకు క్షయవ్యాధిరాగా కనీసం ఆస్పత్రికైనా పంపడానికి ఒప్పుకోలేదు. 1941లో అమెరికా వెడుతూ మార్గరెట్‌ను దిక్కులేనిదానిగా చేసిపోగా 33 ఏళ్ళకే ఆమె చనిపోయింది.

పెళ్ళి అయిన డేనిష్ స్త్రీ రూత్ బెర్లా (Ruth Berlau)తో అమెరికా వెళ్ళిన బ్రెచ్ట్ ఆస్పత్రిపాలైన రూత్‌ను బాగా వాడుకొని తూర్పుజర్మనీ తీసుకొచ్చాడు. ఆమెను సర్వనాశనం చేసి డెన్మార్క్ పంపేశాడు. ఆమెకూ,

బ్రెట్‌కూ పుట్టిన కుమారుడు 1944లో చనిపోయాడు.

చివరకు వైగల్ ఎలాగో బ్రెట్‌ను నిలపెట్టుకున్నది. బ్రెట్ వ్యవహారాలన్నీ ఆమె చూచుకుంటూ, ఇంటి పనులు చక్కబెడుతూ, బ్రెట్ ఎంత నిర్దాక్షిణ్యంగా ప్రవర్తించినా పడి వుంది. బ్రెట్ అనేక మంది స్త్రీల జీవితాలతో ఆడుకునేటప్పుడు చేసేది లేక వైగల్ (Weigel) వారికి చక్కని సలహాలిచ్చేది. బ్రెట్‌కు ఎవరెట్లాపోయినా సరే, తన వలన ఎందరు చిత్రహింసలకు గురైనా సరే, తన నాటకాలు, భావాలే తనకు ప్రధానంగా భావించేవాడు. ఆస్తులు సంపాదించి, డబ్బు దాచి, పైకి మాత్రం కార్మికుడి వలె దుస్తులు వేసుకొని అలాగే నటించేవాడు. శుభ్రంగా కనపడకుండా కమ్యూనిజాన్ని ఆచరణలో పెడుతున్నట్లుగా చూపుతూ, పెట్టుబడిదారీ విధానాన్ని వ్యతిరేకిస్తున్నట్లు లోకాన్ని భ్రమింపజేశాడు. గొప్ప మాయగాడు!

స్టాలిన్ హింసలకూ, హత్యలకూ గురైన వారిలో బ్రెట్ సన్నిహితులు, ఆప్తులూ, స్నేహితులూ ఉన్నారు. కాని బ్రెట్ నోరెత్త లేదు. 1955లో అతడికి స్టాలిన్ బహుమానం లభించింది కూడా. సోవియట్ సైన్యాలు వచ్చి 1953లో తూర్పు జర్మనీ కార్మికుల్ని హతమారుస్తుంటే బ్రెట్ వూరుకున్నాడు.

1954లో గుండె జబ్బు చేసిన బ్రెట్ 1956 ఆగష్టు 14న చనిపోయాడు. అమెరికాలో ఉండగా బ్రెట్‌ను పట్టుకొని విచారణ జరిపినప్పుడు తనకు కమ్యూనిస్ట్ పార్టీ సభ్యత్వం లేదని చెప్పి తప్పించుకొన్న బ్రెట్ జీవితమంతా దొంగ నాటకం ఆడాడు. చివరలో తన విల్లులో 4గురు స్త్రీలకు తన ఆస్తుపాస్తులు రాశాడు. కాని వైగల్‌కు మాత్రమే ఆస్తంతా దక్కింది.

కవిగా, నాటక కర్తగా బ్రెట్ చరిత్రలో తన ప్రత్యేకతను నిలబెట్టుకొన్నాడు.

* Let me put it to you once more.

* I shall go on until you burst into tears.

* It is with a heavy heart.

* I only accepted this job because sentencing people is fun.

* De Minimis non curat lex.

* The Irish (i.e. the Little People) have scant respect for the law.

* Mr Scott-Hopkins, could you assist me as to the meaning of the expression "belt up"?

* Why not my Lord? Why not indeed?

# నాట్యపు దుస్తులు కప్పుకున్న గౌర్రెలు

— జి. కృష్ణ

పాశ్చాత్య నృత్యాలు చూసి భారతీయ నృత్యరంగం ఇంత నాసిగా ఉన్నదేమా అని ఆవేదన పడేవాళ్ళున్నారు. భారతీయ నృత్య రంగాన్ని తల్చుకుంటే చాలు వాళ్లకి దిగులు కలుగుతుంది. భారతీయులలో ఒక తప్పు నమ్మకం వ్యాపించి ఉంది. రంగం హంగులు, నర్తకి అంగాల పొందిక, దేహ సౌష్టవం ఎట్లా ఉన్నాసరే ప్రదర్శిస్తున్న నాట్యం మాత్రం శాస్త్రీయంగా ఉంటే చాలునని. ఈ భావన నాట్యయోగి నందికేశ్వరుని నిర్వచనానికి భిన్నం. ఆయన నర్తక జనానికి చెప్పిన హితవు నేడు ఏ అంతర్జాతీయ సౌందర్యపు పోటీలలో కూడా పాటించ దగినంత ఆధునికంగా ఉంటుంది. ఆదర్శ నర్తకి దేహ సౌష్టవం ఎట్లా ఉండాలో అతడు సవివరంగా విశ్లేషించాడు. అంగాలు ఎట్లా ఉండాలో స్పష్టంగా చెప్పాడు. కళ్లు, తల, మదురు, ముక్కు, చెవులు, పెదవులు, దంతాలు, కబంధం -- ఇవన్నీ ఎట్లా ఉండాలో చెప్పడంలో కాళ్లు ఎట్లా ఉండాలో చాలా పసందుగా చెప్పాడు. దేశంలో ఎక్కడా ఏ నర్తకీ, ఏ నర్తకుడూ నందికేశ్వరుని నిర్వచనానికి దీటు కారు. అసలు అటువంటి సౌష్టవం కలవారు ఎక్కడ ఎప్పుడు కానవస్తారో!

ఒకరి ముఖం బాగుందనుకుందాం -- మిగతా లక్షణాలనేకం అంత బాగుండవు. కబంధం బాగున్నదనుకోండి. కాళ్లు సరి తూగవు. ఏదో ఒక లోపం! ఎందువలన? శరీర సౌష్టవాన్ని పరిరక్షించుకునే, పోషించుకునే కృషి లోప భూయిష్టం అనాలి.

పాశ్చాత్య దేశాలలో నర్తకులను పందెపు గుర్రాల వలే పదిలంగా పెంచి, కాపాడే శిక్షకులు ఉంటారు. నర్తకులకు తగు వ్యాయామం అనుదినం తప్పనిసరి. సమతూకమైన భోజనం తప్పనిసరి. ఆహార విహారాల సరళిని శాస్త్రీయంగా తీర్చిదిద్దుతారు. ఒక్క ఔన్సు కండ కూడా అదనంగా పెరగడానికి వీలులేదు. సహించరు. వాళ్లు అంతగా తమ శరీరం పట్ల శ్రద్ధ వహిస్తారు కాబట్టే పాశ్చాత్య నాట్యం ఏదైనా చూశాం అంటే, ఆ దృశ్యం మన కళ్లల్లో మెసలుతూనే ఉంటుంది. ఆ నాట్యం మనం చూసిన నాట్యాలలోకల్లా బాగుందనే భావం స్థిరపడుతుంది. పాశ్చాత్య నర్తకుల అందచందాలు హృద్యం అనిపిస్తాయి.

భారతీయ నర్తకులలో కొట్టొచ్చేటట్లు కానవచ్చే లోపం, తీరుతెన్నులు లేని కాళ్లు. భారతీయ నాట్యశాస్త్రం కాళ్ల సౌష్టవానికి చాలా ప్రాధాన్యం ఇస్తున్నది. కాళ్ల అందాన్ని గురించి పురాణాలలో పలుతావులలో పేర్కొన్నారు. కాళ్లు చక్కటి నితారుగా ఉండే అరటి కాండాల లాగా ఉన్నవని వర్ణించిన సందర్భాలు న్నాయి. కాళ్లకు వంకర టింకర్లు కూడవు. పట్టులాగా ఉండాలి చర్మం. మంచి ఛాయ ఉండాలి. అంతేగాక నాట్యానికి ముఖ్య ఆధారాలు కాళ్లు. అవి ఆకర్షవంతంగా ఉండాలి. కాళ్లు లేనిదే నాట్యం లేదు.

భారత నాట్యానికి నిర్ణయించిన దుస్తులను గురించి తెలుసుకుంటే, కాలికి ఇచ్చిన ప్రాధాన్యం విదితం అవుతుంది. మోకాలి వరకూ కప్పుతుంది ఆ అర్ధోరుకం. జంఘ యుగాన్ని సౌందర్య వ్యవస్థలో ప్రధాన భాగంగా వర్ణించారు పూర్వ కవులు -- పాద సౌష్టవం, నాట్య సౌష్టవానికి పునాది! కాళ్లు చేతుల చలనం కదా నాట్య నాణ్యాన్ని చూపేది. కాళ్ల అందం,

వాటి చలన లావణ్యం, దుస్తులు ఆ లావణ్యానికి సమకూర్చే మనోహరత్వం -- ఇవి ముఖ్యం. అటువంటి దుస్తులను నేడు నిర్లక్ష్యం చేసి, శాస్త్ర విరుద్ధమైన రంగుల దుస్తులను, కాళ్లను పూర్తిగా కప్పివేసే దుస్తులను, అశాస్త్రీయ దుస్తులను యధేచ్ఛగా ఉపయోగిస్తున్నారు నేడు.

పాదాలు చూశారా -- అదీ నాట్యంలో ముఖ్యమే -- అడుగులు వేయాలి -- పాద విన్యాసం నాట్య నైపుణిలో పేర్కొన దగినది -- తాడనం ఒక ప్రముఖ సంప్రదాయం. కాబట్టి పాద సౌందర్యం ప్రధానం అవుతున్నది. నాట్య ప్రదర్శనలో పాద చలనాలను విజ్ఞులైన ప్రేక్షకులు విధిగా చూస్తారు. పాదాలు శుభ్రంగా, పగుళ్లు లేకుండా, గోళ్లు సరిగా తీసినవిగా ఉండాలి. పాదాల ద్వారా ఆరోగ్య లక్షణాలు స్పష్టం కావాలి. పాద సౌందర్య పోషణకు తీరికలేదని, నాట్య సాధనతోనే కాలం గడుస్తున్నదనీ చెప్పేవారున్నారు. మనదేశంలో ''తాడన'' సంప్రదాయం ఉందన్నాను. పాదాలను కళాభిజ్ఞతతో నేలపై చరచాలి. ఈ పద్ధతి పాశ్చాత్యులకు లేదు కాబట్టి వాళ్ల పాదాలు బాగుంటాయనీ, మన వాళ్ల పాదాలు తాడన వలన మొక్కపోతాయనీ అనే వాదం ఉన్నది. పైగా పాశ్చాత్యులు తమ పాదాలను సాక్సు, స్టాకింగ్స్ వేసుకుని కప్పుతారు. మనవారు పాదాలను కప్పుకునే పద్ధతి ఎరగరని కూడా వాదిస్తారు. ఇది సరైన వాదం కాదు -- తాడనం అంటే కళాత్మకంగా కొట్టడం కానీ మోటుగా బాదడం కాదు. ఇది ఇట్లా ఉంచి, అసలు రంగస్థలాన్ని సరిగా చిమ్మి, పాద విన్యాసాలకు అనువుగా తీర్చిదిద్దే అలవాటు మనవాళ్లకు ఉన్నదా? రక్షణకు, చూసే వారికి మనోజ్ఞంగా ఉండడానికీ కూడా ఇటువంటి జాగ్రత్తలు అవసరం.

మన నాట్య కళాకారుల దృష్టిలో ఉంచ దగిన అంశం మరొకటి ఉన్నది. పాశ్చాత్యులు చాలా ఉత్సాహంతో, ఓజస్సుతో, వేగంగా నాట్యం చేస్తారు. అలసట రాదు -- చెమట పోయదు. అటువంటి పాశ్చాత్య నాట్యాలు మనవారు చూసి ఉంటారు. భారతదేశంలో నే చూసి నర్తకులలో ఇంద్రాణీ రహ్మాన్ ఇట్లా ఓజస్సుతో నాట్యం చేయగలదు.

మనదేశంలో నాట్యం పట్ల వైఖరి మారవలసి ఉన్నది. పూర్తిగా మారిపోవాలి. పాశ్చాత్య నర్తకీ మణులవలే మ వాళ్లు కూడా వ్యాయామం విధిగా చేస్తూ ఉండాలి. ఆహార విహారాదులలో నియమాలు పాటించాలి. అప్పుడు కళ కడిగి వజ్రం లాగా శరీరం సౌష్టవంతో దృఢమవు తుంది. ఆహారం విషయంలో శాస్త్రీయ దృక్పథం అవసరం. ఎక్కువ తినరాదు. ఎక్కువ నిద్ర కూడదు. సోమరితనం వర్జనీయం.

దుస్తులు నిరాడంబరంగా, నాట్యానికి తగినట్టుగా ఉండాలి. కాళ్లను కప్పే దుస్తుల భాగం ఎట్లా, ఎంత ఉండాలో సదవగాహన ఉండడం అవసరం. దుస్తులు కాళ్ల చలనానికి అవరోధాలు కారాదు. కాళ్ల అందాన్ని ఇనుమడింప జేసేటట్లు దుస్తులు ఉండాలి. పాశ్చాత్య నర్తకులకు ఇటువంటి హితవులు చెప్పే పుస్తకాలు అనేకం ఉన్నాయి. మనవాళ్లకు నేర్చుకోవాలనే ఆసక్తి ఉండాలి.

కొందరంటారు -- భారతీయ నృత్యాలు ఆధ్యాత్మిక పరమైనవనీ, ఆధ్యాత్మిక అనుభూతి కోసం ఉద్దేశించినవనీ. శారీరక సౌష్టవం అనవసరమట. ఆహా! ఎంతటి అవకతవక అవగాహన! హాస్యాస్పదన కూడా.

Printed, Published and Edited by Shri ALAPATI RAVINDRANATH for and at Kala Jyothi Process Pvt.Ltd
1-1-60/5, Iftekar Mansion Lane, R.T.C. X Roads, Musheerabad, Hyderabad-500 020.

Phone: 67148/66909.
Grams: CARDI CAP.
Telex: 0425-2043 NAAP IN

AN ADVANCED
TECHNOLOGY
FOR AN IMPROVED
QUALITY OF LIFE

NATCO

NATCO FINE PHARMACEUTICALS PVT. LTD.
Regd off: 1-10/12, Ashoknagar, Hyderabad-500 020.